విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

కనురెప్ప పాటులో ప్రమాదాలు - కనికరించని పాలకులు

విశాలాంధ్ర -వరికుంటపాడు: మండలంలోని ఇసుకపల్లి నుంచి గండిపాలెం కు వెళ్లే రోడ్డు మొత్తం చిల్ల చెట్ల మయంగా మారి ద్విచక్ర వాహనదారులకు , ఆటోలకు, దినదినం గండంగా మారింది. ఎదురుగా వచ్చే వాహనం కూడా కంటికి కనపడక ఎన్నో ప్రమాదాలకు దారి తీసిన సంఘటనలు చోటు చేసుకున్నవి. ఎంతోమంది ఎదురెదురు వాహనాలు ఢీకొన్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇంత జరుగుతున్న పంచాయతీ అధికారులు గానీ సంబంధిత అధికారులు ఎవరు స్పందించకపోవడం దారుణంగా ఉందని గ్రామస్తులు వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిల్లచెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

కరెంట్ షాక్ తో టిప్పర్ డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - కావలి : టిప్పర్ లోని మట్టిని అన్ లోడ్ చేస్తుండగా కరెంట్ వైర్లు టిప్పర్ కు తగిలి డ్రైవర్ మృతి చెందిన సంఘటన కావలి రూరల్ మండలం చెన్నాయపాలెం గ్రామంలో జరిగింది. జలదంకి మండలం రామవరప్పాడు గ్రామానికి చెందిన జలదంకి నరసింహారావు (36) బుధవారం రాత్రి టిప్పర్ డ్రైవర్ గా విధులు నిర్వర్తించడానికి వచ్చాడు. గురువారం ఉదయం టిప్పర్ లోని మట్టిని అన్ లోడ్ చేస్తుండగా కరెంట్ వైర్లు తగిలి షాక్ కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరిగిందన్నారు. వెంటనే తోటి డ్రైవర్లు 108 కు సమాచారం అందించి కావలి ఏరియా వైద్యశాలకు తీసుకురాగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కావలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఉదయం, రాత్రి అనే తేడా లేకుండా గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్నా చర్యలు తీసుకోవడంలో మైనింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఎన్ని సార్లు పిర్యాదులు చేసినా ఫలితం ఉండటం లేదని, అధికారులకు భారీగా ముట్టజెప్పడంతోనే చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలు పార్టీల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సచివాలయాలు తనిఖీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మర్రిపాడు మండలం అల్లంపాడు, భీమవరం గ్రామ సచివాలయాలను మండల సచివాలయల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. అనంతరం సచి వాలయ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లకు ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి చేయాలని తెలిపారు.ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించేలా చూడాలని సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వ హిం చాలన్నారు. ఈ క్రమంలో సచివాలయ సిబ్బంది, గృహ సారదులు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

రాపూరులో లేఅవుట్ లు, సచివాలయాలను సందర్శించిన డీఎల్‌డిఓ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం లోని కంబాలపల్లి, కుమ్మరిగుంట లేఅవుట్ లను మరియు కంబాల పల్లి, శానయ పాళెం గ్రామాల సచివాలయా లను సందర్శించి తగుసూచ నలు జారీచెసిన జిల్లా లెవల్ అభివృద్ధి అధికారి వసు మతి, వీరితో పాటు రాపూరు ఇంచార్జీ ఎంపిడిఓ శివబాస్కర్, హౌసింగ్ ఏఈ రామకృష్ణ పాల్గొన్నా రు.

విద్యుత్ ధరలను తగ్గించాలని సీపీఐ, ఏఐవైఎఫ్ నిరసన

-ప్రజాధనాన్ని దోచుకుంటున్న ప్రభుత్వమంటూ నినాదాలు -సంస్కరణల బిల్లును ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: పెంచిన విద్యుత్ బిల్లులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ, గురువారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సిపిఐ, ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో దీపాలతో నిరసన తెలిపారు. బిల్లుల పేరుతో ప్రజా ధనాన్ని దోచుకుంటున్న ప్రభుత్వం అంటూ నినాదాలతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మాట్లాడుతూ బిజెపి తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణ బిల్లును దేశంలోని అనేక రాష్ట్రాలు వ్యతిరేకించాయని తెలిపారు. అందుకు భిన్నంగా వైసీపీ ప్రభుత్వం ఆ బిల్లును అమలు చేసి ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం గత సంవత్సరం సుమారు మూడున్నర వెయ్యి కోట్ల రూపాయలు అదనంగా విద్యుత్ బిల్లులు వేసి ప్రజల నుండి డబ్బును వసూలు చేసిందని తెలిపారు. ఈ సంవత్సరం కూడా విద్యుత్ సంస్కం`ణల పేరుతో అదనపు బిల్లులు ద్వారా ప్రజల నుండి దాదాపు రూ.6500 కోట్ల రూపాయలు వసూలు చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం కరెంటు బిల్లులను

చూస్తేనే షాక్ కొట్టే రీతిలో, విద్యుత్ చార్జీల బిల్లులు ఉన్నాయని ఎద్దేవా చేశారు. తక్షణమే విద్యుత్ సంస్కరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం సంహరించుకొని, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అజీజ్, అహ్మద్, గౌస్, సర్దార్, బాదుల్లా, ఫయోం, షాకీర్, రసూల్, లతీఫ్ అహ్మద్, యూసుఫ్, షారుఖ్, షాజహాన్, పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పై శిక్షణ

విశాలాంధ్ర-రాపూరు: సచివాల య కన్వీనర్లకు, గృహ సారధు లకు, గ్రామ వా లంటీ ర్లకు జగనన్న సురక్ష కార్యక్రమం పై అవగా హన కల్పించారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పథకం జూలై 1తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమం సందర్భంగా రాపూరు మండలం లో గురువారం కంబాలపల్లి, రాపూరు-2పై దాదుపల్లి సచివాలయంలో సచివాలయం కన్వీనర్లకు, గృహ సారధులకు, గ్రామ వాలంటీర్లకి, రాపూరు మండలం జె.సి. యస్. ఇంచార్జి, దందొలు లక్ష్మీ నారాయణరెడ్డి, బి.యల్.ఓ.లు, పంచాయతీ కార్యదర్శిలు శిక్షణతరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మో హన్ రెడ్డి పేద ప్రజల కోసం ఎటు వంటి ఫీజు చెల్లించకుండా కుల ధ్రువీకరణ, ఆదాయం ధ్రువీకరణ, పెళ్ళి సర్టిఫికెట్, ముటేషన్, రేషన్ కార్డ్‌లో మార్పులు చేర్పు లు, తదితర సేవలు ఉచితంగా అందించేందుకు కృషి చేస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రూ వినియోగించు కోవాలని రాపూరు మండలం జె.సి.యస్ ఇంచార్జి దందోలు లక్ష్మీ నారాయణ రెడ్డి తెలి పారు. ఈ కార్యక్రమంలో రాపూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ, వైసీపీ నాయకులు ఏపూరు సుబ్బారెడ్డి బొమ్మిరెడ్డి వెంకట రమ ణా రెడ్డి, బత్తిన సం జీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, చెల్లటూరు రమణారె డ్డి, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ జలీల్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టిడిపి నేత, మాజీ కార్పొరేటర్ అబ్దుల్ జలీల్ జన్మదినాన్ని పురస్కరించుకొని, మిలిటరీ కాలనీ లో నీ వారి నివాసం వద్ద నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి నేతల ఆధ్వర్యంలో ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు నీళ్ల భారీ గజమాలతో సత్కరించారు. పెద్ద ఎత్తున బాణాసంచాను పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అబ్దుల్ జలీల్ భారీ కేక్ ను కట్ చేసి అందరికీ తినిపించారు. ఈ సందర్భంగా సాబీర్ ఖాన్, హయత్ బాబా మాట్లాడుతూ, రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం అబ్దుల్ అజీజ్, అబ్దుల్ జలీల్ ల నాయకత్వం లో కష్టపడి పనిచేస్తామని తెలిపారు. అబ్దుల్ జలీల్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆయుష్ ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కంటే వెంకట సాయి బాబా, కనపర్తి గంగాధర్, మాతంగి కృష్ణ, ఇక్బాల్, దారా మల్లీ, జాఫర్ పాల్గొన్నారు.

ప్రతి ఇంట సంతోషాలు నింపడం జగనన్న తోనే సాధ్యం

విశాలాంధ్ర - కావలి : సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రతి ఇంట సంతోషాలు నింపడం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. రూరల్ మండలం చెన్నాయపాలెం పంచాయితీ పెద్ద పట్టపాలెం గ్రామంలో గురువారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ఈ 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కులమతాలు, పార్టీలకతీతంగా జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందజేస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జంపాని రాఘవులు, జనిగిర్ల మహేంద్ర యాదవ్, సర్పంచ్ సరోజ నమ్మ, ఎంపీటీసీ యాదగిరి, రాజు, శీను, బాబు, ఏఎంసీ డైరెక్టర్ శ్రీకాం త్, రాము పాల్గొన్నారు.

వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేసుకుని రక్షణ పొందాలి

విశాలాంధ్ర - కావలి : సమాజంలో జరుగుతున్న వివాహాలను రిజిస్ట్రేషన్ చేసుకుని రక్షణ పొందాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పాత ఊరు పంచాంగముల వారి వీధి లోని అంగన్వాడీ కేంద్రం ఆవరణంలో గురువారం వివాహ రిజిస్ట్రేషన్ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా లోక్ అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేసుకుని రక్షణ పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ అధికారులు పవని కుమారి, రంగ పవిత్ర మాట్లాడుతూ మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని చైతన్యం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు: కార్పొరేటర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: డివిజన్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తామని 41 వ డివిజన్ కార్పొరేటర్ కువ్వా కొల్లు విజయలక్ష్మి పేర్కొన్నారు. 41 డివిజన్ పరిధిలోని మూడు సచివాలయాల అడ్మిన్లు, కార్యదర్శులు, వాలంటీర్లు, గృహ సారధులతో గురువారం సమావేశం నిర్వహిం చారు. రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సూచనల మేరకు ఈ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ యల్ ఓ రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న సంక్షేమ ఫలాలు అందించేలా కృషి చేయాలని ఏ ఎల్ ఓ రాజేష్ ను కోరారు. జగనన్న సురక్ష పథకం ద్వారా డివిజన్లో ప్రతి ఇల్లు తిరిగి వారికి అవసరమైన సర్టిఫికెట్లు అందజేసేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి డివిజన్ అధ్యక్షుడు కువ్వా కొల్లు బాబ్జి, సచివాలయం కన్వీనర్లు సుతారం సురేష్, వీరాచారి, ఏడుకొండలు, ప్రదీప్, మహేశ్వరి, ఫర్హాద్ బేగం పాల్గొన్నారు.

నిత్యాదానంకు విరాళం

విశాలాంధ్ర - నెల్లూరు: నెల్లూరు జిల్లా, దగదర్తి మండలం, పెద్ద పుత్తేడు గ్రామ వాస్తవ్యులు తుంగా పాండు రంగా రెడ్డి జ్ఞాపకార్థం ధర్మపత్ని లక్ష్మీ కాంత మ్మ వారి కుటుంబ సభ్యులు పేరున శ్రీవార్ల నిత్య అన్నదానంకు రూ లక్ష నగదు రూపేణా విరాళం సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు , దేవస్థాన సహాయ కమిషనరు, కార్యనిర్వ హణా ధికారి డబ్బుగుంట వెంకటే శ్వర్లు దాతలు పేరున శ్రీవార్లకు ప్రత్యేకంగా పూజలు జరిపించారు. అనంతరం స్వామి అమ్మవార్ల శేష వస్త్రం, కుంకుమ, తీర్థ ప్రసాదములు, విరాళం బాండ్ పోస్ట్ ద్వారా దాతలు చిరునామా కు పంపించారు.

రెడ్ క్రాస్ రక్తకేంద్రం పురోగతిలో 'సేఫ్ ట్రాన్స్' అద్భుతమైన మైలురాయి

విశాలాంధ్ర - కావలి : సురక్షిత రక్త మార్పిడికి సాఫ్ట్ వేర్ సహకారం ఎంతగానో మేలు చేస్తుందని, 'సేఫ్ ట్రాన్స్' సాఫ్ట్ వేర్ ఆవిష్కరణ కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం పురోగతిలో అద్భుతమైన మైలురాయి అని డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. గురువారం కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో "స్లైడ్స్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్" వారిచే " ఇంటాస్ ఫౌండేషన్" వారి సహకారంతో "సేఫ్ ట్రాన్స్" అనే సాఫ్ట్ వేర్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ సి లక్ష్మీనరసారెడ్డి, కనమర్లపూడి కోటేశ్వరరావు, మాగుంట పార్వతమ్మ, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మన్నెమాల గోవిందరెడ్డి, తదితర పెద్దల దాతృత్వంతో కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం ప్రారంభమైందని, అంచలంచలుగా అభివృద్ధి చేస్తూ, గత సంవత్సరం జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక దాతల సహకారంతో కాంపొనెంట్ బ్లాక్ ను ఏర్పరిచామని అన్నారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన సాఫ్ట్ వేర్ కారణంగా సురక్షితమైన, అత్యంత నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. స్లైడ్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ కు చెందిన సాంకేతిక నిపుణులు గోను సురేష్ మాట్లాడుతూ, ఆధునిక వైద్య రంగంలో రక్త మార్పిడి ప్రతిరోజూ లెక్కలేనంత మంది ప్రాణాలను కాపాడుతోందని, రోగుల ఆరోగ్య రక్షణలో కీలకపాత్ర వహిస్తోందని అన్నారు. సురక్షిత రక్తమార్పిడికి తమ సాఫ్ట్ వేర్ భరోసా ఇస్తుందని అన్నారు. దాతల నుండి రక్తసేకరణ తో ప్రారంభమై, అవసరమైన వారికి రక్తం అంద జేసే వరకు రక్తం క్రాస్ మ్యాచ్ పరీక్షలు, కాల పరిమితి, సురక్షితంగా నిలువవుంచడం తదితర అంశాలపై అవసరమైన సూచనలు ఇస్తూ నాణ్యమైన రక్తం రోగులకు అందేవిధంగా పనిచే స్తుందని, మానవ తప్పిదాలను నిరోధిస్తుందని అన్నారు. గత వారం రోజులుగా కావలి రక్త కేంద్రం సిబ్బందికి సాఫ్ట్ వేర్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ లక్షల విలువచేసే సాఫ్ట్ వేర్ కు ఆర్థిక సహకారం(కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు) అందజేసిన ఇంటాస్ ఫౌండే షన్ వారికీ, సకాలంలో సలహాలు ఇచ్చిన నెల్లూరు రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ అజయ్ బాబు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశోవర్ధన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాఫ్ట్ వేర్ శిక్షణ ఇచ్చిన స్లైడ్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సాంకేతిక నిపుణులు సురేష్ బాబు, రక్తపరీక్షల పర్యవేక్షకులు రాజశేఖర్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతి నిధులు ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరి రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, కలికి సాయిపవన్ రెడ్డి, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ రేవంత్, బి యస్ ప్రసాద్, రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలు వంద శాతం అందేలా 23 నుంచి సర్వేలు: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సమాజంలోని అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాల ఫలాలు అందేందుకుగాను ఈనెల 23వ తేదీ నుంచి వచ్చే నెల ఒకటో తేదీ వరకు సర్వే చేపట్టనున్నట్లు నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. 37 డివిజన్ లో గురువారం గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే దాదాపు 97 నుంచి 98 శాతం మందికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని, ఒకటి రెండు శాతం మందికి మాత్రమే ఇవి చేరడం లేదనే కారణంతో ఈ సర్వే చేపట్టినట్టు తెలిపారు. అందులో భాగంగా వైసిపి నేతలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఈ సర్వే చేపడతారని చెప్పారు. సర్వేలో సంక్షేమ పథకాల ఫలాలు అందని వారికి పూర్తిగా అందజేసేందుకు ఈ కార్యచరణను చేపట్టినట్టు తెలిపారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధిని కూడా సీఎం జగన్ మోహన్ రెడ్డి కొనసాగిస్తున్నారని ప్రశంసిం చారు. అందులో భాగంగా ప్రతి సచివాలయానికి ఇంతకు ముందు 20 లక్షల రూపా యలను కేటాయిస్తే, ఇప్పుడు దాన్ని మరో 20 లక్షల రూపాయలు పెంచారని, మిగిలి పోయిన కొద్ది పనులను కూడా పూర్తిచేయాలని భావిం చారని చెప్పారు. తద్వారా అన్ని ప్రాంతాలకు అభివృద్ధి జరుగుతు ందని అభిప్రా యపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస యాదవ్, కార్పొరేటర్ నూనె మల్లికార్జున యాదవ్, హరిబాబు యాదవ్, సలీం, శివ కుమార్ రెడ్డి, బాలాజీ, జీవన్ ప్రసాద్, పాలకీర్తి రవి తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దాను కలిసిన వైసీపీ నాయకులు కామేపల్లి

విశాలాంధ్ర- వరికుంటపాడు: నూతన తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ ఇక్బాల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను శాలు వాతో పూలదండలతో సింగిల్ విండో చైర్మన్ కామేపల్లి వెంకటరత్నం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరువూరు సర్పంచ్ పి భాస్కర్ రెడ్డి, గంగవరపు పుల్లయ్య నాయుడు, మండల కన్వీనర్ బాల గురవారెడ్డి, గుంటుపల్లి నాగభూషణం, మాజీ జడ్పిటిసి భోగినేని శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, తిరు పతయ్య, తోడుందుల నాగేశ్వరరావు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని ఏసి స్టేడియం లో ఆంధ్ర ప్రదేశ్ బ్యాడ్మింటన్స్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్యాలెండర్ ను గురువారం ఏపీబీఏ రాష్ట్ర అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ దేశంలోనే పేరు ప్రఖ్యాతులు సంపాదించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతో మంది క్రీడాకారులు తమ ప్రతిభను చాటారన్నారు. ఇటీవల ఇండోనేషి యాలో ప్రతిష్టాత్మకంగా బ్యాడ్మింటన్ డబుల్స్ టోర్నమెంట్లో ఆంధ్రప్రదే శ్ కు చెందిన సాయి సాత్విక్ రాజ్, చిరాక్ లు అద్భుతమైన విజయం సాధించారన్నారు. జులై 22 నుంచి 25 వరకు అండర్ 17 బ్యాడ్మింటన్ పోటీలను నెల్లూరు నగరంలో నిర్వహిస్తున్నా మన్నారు. అండర్ 19 బ్యాడ్మింటన్ పోటీలను చిత్తూరు జిల్లాలో జూలై 28 నుంచి 31 వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు నెలలో ప్రతిష్టాత్మకమైన ఏపీ స్టేట్ సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లను ఆగస్టు 3 నుంచి 6 వరకు నిర్వహిస్తున్నామని ఈ టోర్నమెంట్ల సుమారు 3 వేల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఏపీ స్టేట్ సబ్ జూనియర్ అండర్ 15 బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలు ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ మూడు వరకు జరుగుతాయన్నారు. సెప్టెంబర్ ఏడు నుంచి పది వరకు జూనియర్ అండర్ 13 బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నామని సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు అండర్ 15 అండర్ 17 యోనెక్స్, సన్ రైజ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష్యులు దూడల సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల వీర వెంకటేశ్వర్లు, డి ఎస్ డి వో యతిరాజ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నేతలు , శ్రీకాంత్, రామ్మోహన్,, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దళితద్రోహి జగన్‌మోహన్ రెడ్డి - టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దళితులపై దాడులు , దౌర్జన్యాలు , శిరోముండనాలు , హత్యలు , దళిత మహిళ లపై అత్యాచారాలు అధికమయ్యాయని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మండిపడ్డారు. గురువారం విజయవాడ నగరంలోని ధర్నా చౌక్ లో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో జరిగిన "ఇంకెంతమంది దళితుల ప్రాణాలు తీస్తావ్ జగన్ రెడ్డి" అంటూ చేసిన నిరసన ధర్నా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య , నక్కా ఆనంద్ బాబు , బొండా ఉమ మహేశ్వర రావు , మాజీ మంత్రులు పీతల సుజాత , దేవినేని ఉమా మహేశ్వర రావు , విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే గద్దె రామ్ మోహన్ రావు , మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , తిరువూరు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శావల దేవదత్తు , రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు , అంగన్వాడీ పొదుపు గ్రూపుల రాష్ట్ర అధ్యక్షురాలు అచంట సునీత హాజరై సంఘీభావం ప్రకటించారు . ఈసందర్భంగా మోషే మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉండగా ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి పేదవానికి సకాలంలో పంచిపెట్టి దళితుల పక్షపాతిగా , ఆపద్భాంధవుడుగా నిలిచారని మోషే గుర్తుచేశారు. యస్.సి , యస్.టి సబ్ ప్లాన్ నిధులద్వారా దళితవాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చే 27 రకాల సంక్షేమ పథకాలను రద్దుచేయడమే కాకుండా యస్.సి , యస్.టి సబ్ ప్లాన్ నిధులను దారిమళ్ళించి దళితులను సంక్షేమం , అభివృద్ధికి ఆమడదూరంలో పెట్టి దళితుల ద్రోహిగా మిగిలారని మోషే ఘాటు వ్యాఖ్యలు చేశారు. రానున్న రోజుల్లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలదోయడం కోసం రాష్ట్రంలోని దళితులందరినీ ఏకం చేస్తామన్నారు. దళితులకు సంక్షేమపథకాలు సకాలంలో అందాలన్నా , దళితవాడల్లో అభివృద్ధి కార్యక్ర మాలు జరగాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని , ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గెలవాలన్నారు. నిరసన ధర్నా కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం కందుకూరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చింతల సింగయ్య , ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణలు అమలు సిగ్గుచేటు

- వైసీపీ ప్రభుత్వంపై వామపక్ష నాయకుల ధ్వజం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బిజెపి తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలకు వైసిపి అమలు పరచడం సిగ్గుచేటు ఆగ్రహించిన వామ పక్ష నాయకులు సంతపేటలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ బిజెపి తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణ బిల్లును దేశంలోని అనేక రాష్ట్రాలు వ్యతిరేకించినా మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం స్వాగతించి ఆ సంస్కరణ బిల్లును ప్రజలపై భారాలు మోపుతూ గతసంవత్సరం మూడున్నర వెయ్యి కోట్ల రూపాయలు అదనంగా విద్యుత్ బిల్లులు వేసి ప్రజల నుండి డబ్బును వసూలు చేశారన్నారు. ఈ సంవత్సరం కూడా విద్యుత్ సంస్కరణల పేరుతో అదనపు బిల్లులు ద్వారా ప్రజల నుండి దాదాపు రూ.6500 కోట్ల రూపాయలు వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో ఇవాళ ప్రజలకు విద్యుత్ చార్జీలు అధికంగా వచ్చాయి కనుక ప్రజలు ఇలాంటి విద్యుత్ సంస్కరణకు వ్యతిరేకంగా తమ నిరసనలు తెలపాలన్నారు. నేటి నుండి ఈనెల 30 తేదీ వరకు అధికంగా వచ్చిన విద్యుత్ బిల్లులు ఉపసంహరణ చేసే వరకు దశలవారీగా పోరాటాలు చేస్తామన్నారు. 30వ తేదీ నెల్లూరు విద్యుత్ శాఖ భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ ఎంఎల్ నాయకులు లక్ష్మీ రెడ్డి, యానదయ్య, సీపీఐ నాయకులు సయ్యద్ సిరాజ్, షానవాజ్, మున్నా, గౌస్, సీపీఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్థానిక యువతకు 75 శాతం ఉద్యోగాలివ్వాలని చట్టం చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే: మంత్రి కాకాని

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పరిశ్రమల స్థాపనలో స్థానిక యువతకు 75 శాతం ఉద్యోగాలు కచ్చితంగా ఇవ్వాలని చట్టం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండ లంలోని సర్వేపల్లి గ్రామ పరిధిలో 610 కోట్ల రూపాయలతో నిర్మించనున్న క్రిబ్‌కో బయో ఇథనాల్ ప్లాంట్‌కు 315 కోట్ల రూపాయలతో నిర్మించనున్న విశ్వ సముద్ర బయో ఇథనాల్ ప్లాంట్ లకు గురువారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ గా శంకు స్థాపన చేయగా, సర్వేపల్లిలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజక వర్గ పరిధిలోని సర్వేపల్లి గ్రామంలో 610 కోట్ల రూపాయలతో నిర్మించనున్న క్రిబ్కో బయో ఇథనాల్ ప్లాంట్ కు, 315 కోట్ల రూపాయలతో నిర్మించనున్న విశ్వ సముద్ర బయో ఇథనాల్ ప్లాంట్ లకు వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి శంకు స్థాపన చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. మొత్తం 925 కోట్ల రూపా యలతో నిర్మించనున్న ఈ రెండు ప్లాంట్ల నిర్మాణాల వలన ఈ ప్రాంతానికి చెందిన సుమారు 1,050 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కలగడంతో పాటు ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చేదేందుకు వీలుకలుగుతుందని మంత్రి తెలిపారు. ఈ ప్లాంట్స్ నిర్మాణాలకు కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని మంత్రి తెలిపారు. భూములిచ్చిన రైతాంగానికి న్యాయం జరిగేలా నష్ట పరిహా రం అందించారని మంత్రి అన్నారు. పరిశ్రమల స్థాపనలో స్థాని క యువతకు 75 శాతం ఉద్యోగాలు కచ్చితంగా ఇవ్వాలని చట్టం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కు తుందన్నారు. కృష్ణపట్నంలోని జెన్ కో యూనిట్స్ నిర్మాణాలకు భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించారని జెన్ కో 3వ యూనిట్ కు సంబంధించి భూములు ఇచ్చిన 200 కుటుం బాలకు ఉద్యోగాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ఈ ప్రాంత కుటుంబాలకు అండగా ఉంటూ, చదువు కున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పరిశ్రమల యాజమాన్యాలను మంత్రి కోరారు. ఈ ప్రాంతంలో ఉన్న పరిశ్రమలు మనది, మాది అనే

భావన ఈ ప్రాంత ప్రజల్లో కలిగేలా సంబంధిత యాజమాన్యాలు నడుచు కోవాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నేడు రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ కార్యక్ర మంలో శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బల్లి కళ్యాణ్ చక్రవర్తి,. కలెక్టర్ యం. హరి నారాయణన్, క్రిబ్‌కో బయో ఇథనాల్ ప్లాంట్ డైరెక్టర్స్ వి.ఎస్.ఆర్ ప్రసాద్, ఎం.ఆర్.శర్మ, విశ్వ సముద్ర బయో ఇథనాల్ ప్లాంట్ డైరెక్టర్ వేణుగోపాల్, పరిశ్ర మల శాఖ జి.ఎం సుధాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, తహశీల్దార్ శ్రీకృష్ణ, వెంకటాచలం మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంపి ఆదాలకు సత్కారం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఆయన స్వగృహంలో గురువారం జిల్లా వైసీపీ యువజన విభాగం భారీ సత్కారం చేసింది. వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా ఎంపికైన మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి తనకు పదవి లభించిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మేళ తాళాలతో, బాణ సంచాతో అధిక సంఖ్యలో యువకులతో తరలివచ్చారు. భారీ గజమాలతో సత్కరించి తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి మల్లు సుధాకర్‌రెడ్డి, మైపాడు అల్లాబక్షు, పాలకీర్తి రవి, జీవన్ ప్రసాద్, నగరంలోని పలు ప్రాంతాల యువకులు పాల్గొన్నారు.

మండల విద్యాశాఖ అధికారులకు సన్మానం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని మండల ఎంఆర్సి భవన్ లో నూతనంగా మండ ల విద్యాశాఖా దికారి 2గా విధు లలో చేరిన మల్లికా ర్జున, మండ లం లో విధులు నిర్వహిస్తున్న మండల విద్యాశాఖ అధికారి రవి కుమార్ ను గురువారం బీటీఏ నాయకులు గౌరవ పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీటీఏ నాయకులు పాల్గొన్నారు.

కోవూరు సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరా వు ను గురువారం స్థానిక శాసన సభ్యులు మాను గుంట మహీధర్ రెడ్డి పరామర్శిం చారు. ఈనెల ఏడ వ తేదీన సర్పంచ్ మాధవరావు తండ్రి మరణిం చారు. దీంతో ఎమ్మెల్యే సర్పంచ్ కుటుంబ సభ్యులను పరా మర్శించి కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాక రమని, ధైర్యంగా ఉండాలని, మనో నిబ్బరంతో ముందుకు సాగాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట వైసిపి నాయకులు కొండూరి వసంతరావు, పబ్బిశెట్టి శివ, గ్రామ ప్రజలు ఉన్నారు.

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల స్వాధీనం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్థానిక రవాణా శాఖాధికారులు ఉపరవాణ కమిషనర్ చందర్ వారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వాహన గురువారం తెల్లవారు జామున తనిఖీలు నిర్వహించారు. ఆ తనిఖీలలో భాగంగా త్రైమాసిక పనులు చెల్లించకుండా బెంగళూరు నుండి విజయవాడ వెళుతున్న నాలుగు ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాలను గుర్తించారు. సదరు వాహనాలపై వాహన తనిఖీ రసీదులు నమోదు చేసి నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా త్రైమాసిక పన్ను చెల్లించకుండానే ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాలు తిరగడం పట్ల రవాణా శాఖ తీవ్రమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. జాతీయ రహదారిలో ఇతర వాహనాల డ్రైవర్ల కళ్ళకు ఇబ్బంది కలిగేలా మిరుమిట్లు గొలిపే కాంతి వంతమైన లైట్లు కలిగిన వాహనాలపై ముఖ్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ పై పది కేసులు నమోదు చేశారు. ప్రైవేట్ ట్రావెల్స్ సరుకు రవాణా చేస్తున్న పది వాహనాలపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు బాలమురళీకృష్ణ, గోపి నాయక్, రాంబాబు , సుందర్ రావు,కార్తీక్ పవన్, పూర్ణ చంద్రరావు, స్వప్నిల్ రెడ్డి పాల్గొన్నారు. గత వారంలో కూడా త్రైమాసిక పన్ను చెల్లించకుండా తిరుగుతున్న మూడు ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాలపై చేయడం జరిగింది. ఈ మాసంలోనే టాక్స్ చెల్లించకుండా తిరుగుతున్న 7 ఏడు వాహనాలపై కేసులు నమోదు చేయడం పట్ల ఉప రవాణా కమిషనర్ చందర్ వాహన తనిఖీ అధికారులను అభినందించడం జరిగింది. ఇది సమిష్టి జట్టు కృషి అని అన్నారు. దాదాపు ఈ వాహనాలపై 30 లక్షల రూపాయల పన్ను, పెనాల్టీ వసూలు కావలసి ఉందని ఉప రవాణా కమిషనర్ చందర్ తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ వాహన యజమానులు త్రైమాసిక పనులు చెల్లించకపోవడం పట్ల తీవ్రంగా పరిగణించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

విద్యార్థులు పాఠశాలలోనే భోజనం చేయాలి: ఎంఈఓ

విశాలాంధ్ర-మనుబోలు: విద్యార్థులు పాఠశాలల్లోనే భోజనం చేయాలని మనుబోలు మండల ఎంఈఓ శేషాద్రి వాసు పేర్కొన్నారు. గురువారం ఆయన మనుబో లు బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పోష కాహారం జగనన్న గోరు ముద్ద గుడ్డు వంటి పోషక విలువలు కలిగిన భోజనాలు పాఠశాలల్లో అంది స్తుందని, కనుక ప్రతి విద్యార్థి పాఠశాలలోనే భోజనం చేసి పోషక విలువలు పెంచు కోవాలని కోరారు. విద్యార్థులు ఇంటి వద్ద భోజనం చేయకుండా పాఠశాలలో తింటే పుష్కలంగా విటమిన్లు లభిస్తాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయడం విశేషం, ప్రతి విద్యార్థి బాగా చదువుకుని పాఠశాలకు ఉపాధ్యా యులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డేవిడ్ ,ఉపాధ్యాయులు రాధయ్య, వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు అన్నమాల ప్రభాకర్ రెడ్డి, హై స్కూల్ సిబ్బంది ఉన్నారు.

మృతుడు పోర్టు కార్మికుని కుటుంబానికి రూ.5.50 లక్షల పరిహారం చెల్లింపు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 21వ తేదీన కృష్ణపట్నం పోర్టులో లోడర్ కింద పడి విశ్వనాథ్ అనే వెల్డర్ మృతి చెందాడు. ఈ విషయం తెలుసు కున్న సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టీవీవి ప్రసాద్, కే అజయ్ కుమార్, కృష్ణపట్నం పోర్టు క్లస్టర్ అధ్యక్షులు కార్యదర్శులు గడ్డం అంకయ్య, గోగుల శ్రీనివాసులు నెల్లూరులోని ప్రభుత్వ ఆసు పత్రికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులతో కలిసి నష్టపరిహారం పై డిమాండ్ చేయడం జరిగినది. దీనిపై శివ ఎంటరు ప్రైజెస్ మారుతి నందన్ ప్రతి నిధులతో మాట్లాడి ఐదు లక్షల 50 వేల రూపాయలు నష్ట పరిహారం ఇప్పించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లా డుతూ కృష్ణపట్నం పోర్టులో ఉన్న కార్మి కులకు ఈఎస్ఐ, పి.ఎఫ్, ఇన్సూరెన్స్ లాంటివి లేకపోతే వారి కుటుంబాలు వీధిన పడతాయని, వెంటనే యాజ మాన్యం చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికుల చేత 12 గంటల పని చేయించు కోవడం, కాలం తీరిన వాహనాలతో పని చేయిం చడం, వాహ నాలకు హెల్పర్లు లేకపోవడం వలన ప్రమా దాలు జరుగు తున్నాయన్నారు. జిల్లాలోని పిఎఫ్, ఈఎస్ఐ కార్మిక శాఖ అధికారులు కృష్ణపట్నం పోర్టుపై దృష్టి సారించి యాజమా న్యాలతో అర్హులైన కార్మికు లందరిచేత ఎన్రోల్ చేయించాలని ఈ సందర్భంగా కోరారు.

ఏఎస్ పేటలో ఎన్‌డిసిసి బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటు

- బస్టాండ్ సమీపంలో భవనం పరిశీలన
- సీఈవో శంకర బాబు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేటనెల్లూరు సెంట్రల్ బ్యాంక్ పరిధిలో ఏఎస్ పేట మండల కేంద్రంలో త్వరలో నూతన బ్రాంచ్ ప్రారంభించనున్నట్లు ఆ బ్యాంక్ సీఈవో శంకర్ బాబు తెలిపారు.ఏఎస్ పేటమండలం రాజవోలు సొసైటీ కార్యాలయంను ఆయన గురువా రం తనిఖీ చేశారు. లావాదేవీలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా 13 బ్రాంచ్ లు మంజూరుకు ప్రతిపాదనలు పంపించామని వాటిలో ఐదు బ్రాంచులకు పర్మిషన్ వచ్చిందన్నారు. జిల్లాలోని ఏఎస్పేట, కలువాయి, బిట్రగుంట, జలదంకి, ముత్తుకూరు మండలాల్లో నూతన బ్రాంచ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.సహకార బ్యాంకు పరిధిలో ఉన్న సొసైటీలు లాభాల బాటలో ఉన్నాయన్నారు50 సొసైటీల పరిధిలో లావాదేవీలు సక్రమంగా జరుగుతూ లాభాల బాటలో ఉన్నాయని తెలిపారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు, గృహ నిర్మాణాలకు రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఏర్పాటు చేయనున్న ఏఎస్పేట బ్రాంచుల్లో ఏటీఎం సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని వర్గాలకు రుణాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు, రాజవోలు సొసైటీ కార్యదర్శి రమేష్, ఏఎస్పేట సర్పంచ్ భర్త జిలాని పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఐఇఆర్‌పిల సమీక్షా సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సహిత విద్య కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని భవిత కేంద్రాలలో పనిచేస్తున్న ఐఇఆర్పి లకు దర్గామిట్టలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దివ్యాంగ పిల్లలకు విద్యతో పాటు వారి మానసిక శారీరక అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా సహిత విద్యా సమన్వయకర్త సితారి ధనమ్మ తెలిపారు. 0-18సంవత్సరాల దివ్యాంగ పిల్లలందరికీ సదరం సర్టిఫికెట్ ఉండాలని , అర్హులైన ప్రతి ఒక్కరూ పొందు పెన్షన్ వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ఒక్క ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సదరం సర్టిఫికెట్ ఉండాలని దాని ద్వారా ప్రభుత్వం అందించే సహాయ సహకారాలు ప్రతి ఒక్క విద్యార్థికి పొందాలని తెలియజేశారు. భవితా కేంద్రాలలో ఉన్న ప్రతి ఐఇఆర్‌పిలు వారి మండల పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను గుర్తించి చదువు పట్ల ఆసక్తిని పెంపొందించి పాఠశాలలో చేర్పించాలని, వారి అభ్యున్నతికి అన్ని విధాలుగా సహకరించాలని ఐఇఆర్‌పిలను కోరారు.

కోదండ రామయ్య కు ఇన్‌స్పైర్ అవార్డు

విశాలాంధ్ర- నెల్లూరు: కోవూరు మండలం పడుగుపాడు పంచాయితీ స్టవ్ బీడీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు ప్రముఖ మోటివేషనల్ సైకాలజిస్ట్ జి.కోదండ రామయ్యను జిల్లా విద్యా శాఖ సమగ్రశిక్ష సంయుక్తంగా ఇన్‌స్పైర్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. కోదండ రామయ్య ఒక సైకాలజిస్ట్ గా, ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు 2023 పబ్లిక్ పరీక్షలకు ముందు స్టడీ స్కిల్స్, మెమరీ టిప్స్ ఎగ్జామినేషన్ ప్రెజెంటేషన్ స్కిల్స్ ను వారికి బోధించినందుకు తన ప్రేరణ తరగతులతో విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపి నందుకు ఆయనకు ఈ అవార్డ్ ను బహుకరించారు. నెల్లూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధి కారి గంగా భవాని , సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిహెచ్ ఉషా రాణి కావలి, డీవైఇవో హరిప్రసాద్, జిల్లా అకడమిక్ మోనిటరింగ్ అధికారి సుధీర్ బాబు పాల్గొని కోదండ రామయ్య కు అవార్డ్ తో పాటు, ప్రశంసా పత్రాన్ని బహుకరించారు.

రైతు భరోసా కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు మండలంలోని రైతు భరోసా కేంద్రాలను ఓగూరు, పలుకూరు కందుకూరు సహాయ వ్యవసా య సంచాలకు రాలు డాక్టరు పి.అనసూయ రైతు భరోసా కేంద్రాలను సందర్శించి, గ్రామ వ్యవసాయ సిబ్బందికి వివిధ సలహాలు సూచనలు తెలిపారు. ఆఫీస్‌కి సరైన సమయానికి రావాలని, అన్ని స్కీమ్స్ రైతులందరికీ తెలపాలన్నారు. పచ్చి రొట్టె విత్తనాలు సరైన సమ యంలో అందజేయాలని, మట్టి పరీక్షలకు రైతుల నుండి మట్టి నమూనాలను సేకరించా లని, రైతులం దరికీ పీఎం కిసాన్ ఇకెవైసీ చేయించాలని, డాక్టరు వైఎస్ఆర్ రైతు భరోసా స్కీమ్ కింద అర్హులైన రైతు లబ్ధిదారులు పీఎం కిసాన్ 14 వ విడత డబ్బులు పొందదానికి తప్పని సరిగా ఇకెవైసీ చేయించు కోవాలనీ, ఇకెవైసీ చేయించు కోవడానికి గడువు ఈ నెలాఖరు 30 లోపు ముగియనుందని, అర్హులైన రైతులందరూ వారి సమీప రైతు భరోసా కేంద్రంలో సంప్రదించి ఇకెవైసీ చేయించుకోవాలని కోరారు. లేకుంటే పీఎం కిసాన్ 14 వ విడత డబ్బులు వారి ఖాతాలలో జమ కావని తెలిపారు. వారి వెంట కందు కూరు మండల వ్యవసాయధికారి రాము ఉన్నారు.

పాఠశాలల తనిఖీ

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని దుర్గం పల్లి గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలను స్థానిక మండల విద్యాధికారి(1) షేక్ మస్తాన్ వలి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థిని విద్యార్థుల పఠన అభ్యాసన సామర్థ్యలను నైపుణ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయ విద్యార్థులు, ఆయా మధ్యాహ్న భోజన కార్మికుల హాజర పట్టికను పరిశీలించారు. గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచి చూసి భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెండు పాఠశాలలలో రెండో విడతలో భాగంగా జరుగుతున్న మనబడి నాడు నేడు పనులను పరిశీలించారు. అదనపు గదుల నిర్మాణం తప్ప మిగిలిన పనులన్నీ త్వరగా పూర్తి చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ జాఫర్ అహ్మద్, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అడవి పేరంటాలమ్మ పొంగళ్లు

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని గన్నేపల్లి పంచాయతీలో వెలిసి ఉన్న అడివి పేరంటాల అమ్మ వారి నెల పొంగళ్లు సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని మహిళలు పెద్ద ఎత్తున దేవస్థానం ప్రాంగణంలో పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా పేరంటాల అమ్మ సేవా ట్రస్ట్ శాశ్వత అన్నదాన కమిటీ సభ్యులు భక్తులకు తీరుతా ప్రసాదాలు పంచి పెట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యం లో భక్తులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరి చిన్న తిరుపతయ్య, సోమాటి కృష్ణ గ్రామ సర్పంచ్ నెల్లూరి వెంకటస్వామి నాయుడు, తోమాటి నరసింహా రావు కల్లూరి పెద్ద తిరుపతయ్య, గడ్డం శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, హుస్సేన్ య్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామ్

విశాలాంధ్ర- రాపూరు:రాపూరు మండలం అక్కమాంబాపురం గ్రామానికి చెందిన వంగపాటి ఆకాష్ రామ్ సైదాపురం మం డలం లోని గ్రిద్దలూరు గ్రామాని కి చెందిన మస్తాన్ అనే యువ కుడు తో సమీరకు వివాహం అయింది. వివాహిత సమీర తో ఆకాష్ రామ్ కాలేజీ లో చదు వుతున్న సమయం లో వారిద్దరి మధ్య ప్రేమ చిగురించింది. దీం తో ఆమె కు వివాహం అయిన రెండున్నర నెల తరువాత ఆమె ను తీసుకువెళ్లడం తో బర్త ఆ మె తల్లదండ్రుల పిర్యాదు తో ఆకాష్ రామ్ ను పోలీస్ లు అరెస్ట్ చేసి విచారణ చేసారు. అయితే ఆకాష్ రామ్ ను పోలీ స్ లు కొట్టడం తో పాటు సీజ్ చేసిన గడ్డి మందును స్టేషన్ లో ఉంచి తాగించి చావుకు కార ణం అయ్యారని దీంట్లో స్టేషన్ సెంట్రీ గా వున్న రైటర్ వీర భద్రం గడ్డి మందును తాగి చావమని అన్నారని ఆరోపణ దీంతో గడ్డి మందు తాగి తిరుపతి రుయా ఆసుపత్రి లో చికిత్స పొందు తూ మృతి చెందారు.దీంతో ఏం అర్ పి ఎస్ అధ్వర్యంలోకుటుం బ సభ్యులతో రోడ్డు పై యించి ఉద్రిక్తత చోటు చేసుకుం ది.కిలోమీటర్ల మేర వాహనాలు అగి ట్రాఫిక్ జామ్ అయింది. ఎస్ఐ ని,కానిస్టేబుల్ ను ఎస్పీ సస్పెండు చేశారు.

రైతులకు బీమా చెల్లించాలి

విశాలాంధ్ర- ఉదయగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమాను రైతులకు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు నాయకులు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చేయూతనిచ్చిందని ఆయన అన్నారు. మెట్ట ప్రాంత రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంట పండించేందుకు పెరిగిన పెట్టుబడి కవులు ధరను దృష్టిలో పెట్టుకొని ఎకరాకు 52 వేలు బీమా చెల్లించాలని కోరారు. పసుపు రైతులు తమ పంటను పూర్తిగా అమ్ముకుంటున్నప్పటికీ ఈరోజు వరకు పంట భీమా పడకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి శ్రద్ధ తీసుకొని పసుపు కొనుగోలు కేంద్రం ఏర్పా టు చేయడం అభినం ది స్తున్నామని అ న్నారు. మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పసుపు రైతుల ఖాతా ల్లో 52 వేలు బీమ పడేలా కృషి చేయాలన్నారు పసుపు కొనుగోలు కేంద్రంలో 6850 పసుపును కొనుగోలు చేశారని ఆధార రైతులకు పెరిగిన పెట్టుబడి కారణంగా గిట్టు బాటు కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 15000 చెల్లించేలా రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేయాలని అన్నారు రైతు భరోసా కేంద్రాల ద్వారా పంటను కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయ, సిపిఎం మండల కార్యదర్శి ఫరీద్దీన్ భాష వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

యూనిఫాం సివిల్ కోడ్‌పై వినతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: యూనిఫాం సివిల్ కోడ్‌పై ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియా ఉల్ హక్ ఢిల్లీలోని జాతీయ మైనార్టీ కమిషన్ చైర్మన్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఢిల్లీలో జాతీయ మైనారిటీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ సింఘ్ లాల్పుర కార్యాలయంలో లేక పోవడంతో కార్యాలయ సిబ్బందితో ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియా ఉల్ హక్ కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లా కమిషన్ ప్రతిపాదిత యూనిఫాం సివిల్ కోడ్‌ను ప్రవేశ పెట్టడం వెనుక ఉన్న ఆలోచన ఏమిటంటే అన్ని వ్యక్తిగత చట్టాల నుండి ఉత్తమమైన వాటిని పొందడం, దాన్ని ఏకీకృతం చేసి, అందరికీ అమలు చేయగల, వివాదాస్పదం కానందున అందరూ స్వాగతించేలా ఒక ఏకరూప చట్టాన్ని రూపొందించడం, ఎవరి చట్టమైనా, లా కమిషన్ ఆలోచన పూర్తిగా మంచిది కాదన్నారు. భారతదేశ సహజ న్యాయం, రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందన్నారు. ఇది సమాజంలోని శాంతి యుత వాతావరణాన్ని దెబ్బతీయవచ్చని, మనం భిన్నత్వంలో ఏకత్వానికి పేరుగాంచామని, వివిధ రంగులు మంచి వస్త్రాన్ని తయారు చేస్తాయని, ఒక రంగు అందంగా కనిపించే వస్త్రాన్ని తయారు చేయదని, మనం తినే ఆహారం కూడా భిన్నమైన రుచిని కలిగి ఉంటుందని, దక్షిణ భారత సాంబార్ ఉత్తర భారతీయులకు, ఉత్తర భారత రోటీలకు దక్షిణ భారతీయులకు సరిపోదని, తాము మార్గంలో నడవకూడదని, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లకు చెందిన అనేక వ్యక్తిగత చట్టాలు భారతదేశంలో స్వాతంత్ర్యం నుండి ఇప్పటి వరకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అమలులో ఉన్నాయని, వారు తమ చట్టాలను బలంగా విశ్వసిస్తార న్నారు. వారు భారతదేశంలో యూనిఫాం సివిల్ కోడ్‌ను ఎప్పుడూ స్వాగతించరని, మన దేశం అనేక మతపరమైన విభాగాలను కలిగి ఉన్నందున, యూనిఫాం సివిల్ కోడ్ తగింది కాదన్నారు. ప్రత్యేకంగా ముస్లిం కమ్యూనిటీ ప్రజలు భారతదేశంలోని యూనిఫాం సివిల్ కోడ్‌ను ఎప్పటికీ అలరించరని, ఎందుకంటే తాము ముస్లిం చట్టాన్ని దైవిక చట్టాన్ని బలంగా విశ్వసిస్తున్నామన్నారు. మొత్తం ప్రపంచంలో నివసిస్తున్న ముస్లిం సమాజం ప్రజలు కూడా ముస్లిం దైవిక చట్టం కంటే మెరుగైన చట్టం లేదని గట్టిగా నమ్ముతా రన్నారు. అందువల్ల, భారతదేశంలో యూనిఫాం సివిల్ కోడ్‌ను ప్రతి పాదించడంపై లా కమిషన్ ఆఫ్ ఇండియా ఆలోచనను తాము తీవ్రంగా వ్యతిరేకి స్తున్నామని, గతంలో మోడీ కి లా కమిషన్ కామన్ సివిల్ కోడ్ సాధ్యం కాదని నివేదిక సమర్పించిందన్నారు. రాజ్యాంగం ద్వారా హామీ ఇవ్వబడిన ఆర్టికల్ నెం.25, 26, 28, 29, 30 ప్రాథమిక హక్కుల ప్రకారం యథాతథ స్థితిని కొనసాగించాలని అభ్యర్థిం చామన్నారు. ఈ సమస్యపై వ్యక్తిగత విచారణ కోసం ఎదురు చూస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మీరా మొహిద్దిన్, అబ్దుర్ రహీమ్ పాల్గొన్నారు.

21,23 డివిజన్లలో రూ.3.20 కోట్లతో అభివృద్ధి: ఎంపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 21, 23 డివిజన్లలో అభివృద్ధి పనులకు మూడు కోట్ల 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజక వర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. 21వ డివిజన్‌లోని రవీంద్ర నగర్‌లో 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డుకు, 23వ డివిజన్లోని సిసి రోడ్డుకు 20 లక్షల రూపాయలతో గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే 21వ డివిజన్‌లో 80 లక్షల రూపా యలు అభివృద్ధి పనులకు కేటాయించామని, మరో 80 లక్షల రూపాయలు ఇస్తామని, 23వ డివిజన్‌లో 4 సచివాలయాల పరిధిలో అభివృద్ధి పనులకు కోటి 60 లక్షల రూపాయలు కేటాయించనున్నట్టు తెలిపారు. రోడ్లు, డ్రైన్లు అవసరమైన చోట వాటిని నిర్మిస్తామని తెలిపారు. భారతదేశంలో ఎక్కడా లేనంత సంక్షేమాన్ని చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి పనులకు కూడా సమ ప్రాధాన్యమిస్తూ ముందుకు వెళుతున్నారని తెలిపారు. అయితే టిడిపి దానికి వత్తాసు పలికే పత్రికలు అభివృద్ధి జరగడం లేదని దొంగ ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. విద్య, వైద్యంకు సీఎం జగన్ మొదటి ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. అందువల్లే ప్రభుత్వ స్కూళ్లలో అద్భుతమైన ఫలితాలు లభిస్తున్నాయని గుర్తు చేశారు. మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని, సీఎం జగన్ మరింతగా విస్తరించి అందరికీ అందుబాటులోకి తెచ్చారని ప్రశంసించారు. నగరం పలు ప్రాంతాలకు విస్తరించిందని, లేఔట్లు వేసేవారు రోడ్లు, డ్రెయిన్లు వేయకుండా చేతులు దులుపు కుంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక ముందు అలా కుదరదని, దీనిపై ఒక సమావేశాన్ని నిర్వహించి కట్టడికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు వైసిపి నేతల సహకారంతో నగరాన్ని, రూరల్ ప్రాంతాన్ని అభి వృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, కార్పొరేటర్ మోయిళ్ల గౌరీ, సురేష్ రెడ్డి, కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసరెడ్డి, పాతపాటి ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. కార్పొరేటర్లు సత్తార్, మూలె విజయభాస్కర్ రెడ్డి, వైసీపీ నేతలు కోటేశ్వర్ రెడ్డి, ఏసు నాయుడు, రియాజ్, కోడూరు కమలాకర్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, హరిబాబు యాదవ్, పాలకీర్తి రవి, అల్లా బక్షు, మేఘనాథ్ సింగ్, జీవన్ ప్రసాద్, సుధీర్ రెడ్డి, సూరిబాబు పాల్గొన్నారు.